@netifocusnews @focustv www.netifocusnews.com
TS-18-0006625
FOCUS TELUGU TV
అనునిత్యం - ప్రజాపక్షం
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
COMPLIMENTARY COPY
తెలుగు డిజిటల్ దినపత్రిక
ఎడిటర్: యం.తరుణ్ || తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక || ఆదివారం 03, మార్చి 2024 || పేజిలు: 04

# బీజేపీ లోక్‌సభ సైరన్..





## 195 మందితో తొలి జాబితా ప్రకటించిన బీజేపీ హైకమాండ్..

- తెలంగాణలోని మొత్తం 17 సీట్లకు గాను 9 స్థానాలకు ఎంపిక..
- పలు సీట్లలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల నుంచి వచ్చే బలమైన నేతల కోసం వెయిటింగ్!
- వారణాసి నుంచి మోడీ, గాంధీనగర్ నుంచి షా
- దివంగత సుష్మస్వరాజ్ తనయ బాన్సురాకు టిక్కెట్
- గుణ నుంచి జ్యోతిరాదిత్య.. పోరుబందర్ నుంచి మన్సూఖ్..
- మల్కాజిగిరి దక్కించుకున్న ఈటెల రాజేందర్..
- పార్టీలో చేరిన బిబి పాటిల, భరత్‌లకు చోటు..

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-మార్చి2:

బీజేపీ అందరి కన్నా ముందుగా లోక్‌సభ ఎన్నికలకు 'సై'రన్ మోగించింది. తెలంగాణ లోని మొత్తం 17 లోక్‌సభ సీట్లకుగాను 9 స్థానాలకు అభ్యర్థులతో తొలిజాబితాను ప్రకటించింది. ఇందులో ముగ్గురు సిట్టింగ్ ఎంపీలు కిషన్‌రెడ్డి (సికింద్రాబాద్), బండి సంజయ్ (కరీంనగర్), ధర్మపురి అర్వింద్ (నిజామాబాద్)లకు తిరిగి అవే స్థానాలు ఇచ్చారు. తాజాగా పార్టీలో చేరిన ఇద్దరు బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీల్లో బీబీ పాటిల్‌కు జహీరాబాద్, పి.రాములు కుమారుడు భరత్‌కు నాగర్‌కర్నూల్ సీటు దక్కాయి. పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్‌కు మల్కాజిగిరి, కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి చేవెళ్ల, బూర నర్సయ్యగౌడ్‌కు భువనగిరి, పార్టీ నేత మాధవీలతకు హైదరాబాద్ టికెట్లను ప్రకటించారు.

మిగతా 2లో..





## అంగన్‌వాడీల్లో బయోమెట్రిక్, సీసీ కెమెరాలు

- నిధులు పక్కదారి పట్టకుండా చర్యలు: సీఎం రేవంత్‌రెడ్డి
- అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాల నిర్మాణం
- ఆరేళ్లలోపు పిల్లలకు ప్రీప్రైమరీ విద్య అందించేలా ఏర్పాట్లు
- మహిళా, శిశు సంక్షేమ శాఖపై సీఎం సమీక్ష

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-మార్చి2:

రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో బయోమెట్రిక్ హాజరు చేపట్టాలని, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆదేశించారు. అన్ని అంగన్ వాడీ కేంద్రాలకు సొంత భవనాలు ఉండేలా చూడాలని, అవసర మైనచోట కొత్త భవనాలను నిర్మించాలని సూచించారు. శనివారం సచివాలయంలో మహిళాభివృద్ధి, శిశు, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖలపై సీఎం సమీక్షించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలకు సరైన పౌష్టికాహారం అందించడ మే లక్ష్యమని ఈ సందర్భంగా సీఎం చెప్పారు. ఈ క్రమంలో మిగతా 2లో..

## 11న ఇందిరమ్మ ఇళ్లు

- ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరు
- 'ప్రజాపాలన' దరఖాస్తుదారులకు ప్రాధాన్యం
- విధి విధానాలు ఖరారు చేయాలని, ఇళ్ల డిజైన్లను రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయం

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-మార్చి2:

ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో భాగమైన 'ఇందిరమ్మ'ఇళ్ల పథకానికి ఈ నెల 11న శ్రీకారం చుట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. ప్రతి నియోజకవర్గానికి తొలుత 3,500 ఇళ్లను మంజూరు చేయనున్నట్టు తెలిపారు. ఆరు గ్యారంటీల్లో ఒకటైన ఈ పథకం అమలును ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని.. రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలందరికీ వర్తింపజేసేలా మిగతా 2లో..



## మేడిగడ్డపై ముందే ఎందుకు మేల్కోలేదు

- నిర్వాసితుల గురించి ఎందుకు మాట్లాడలేదు
- కాళేశ్వరంపై కెసిఆర్ క్షమాపణలు చెప్పాలి
- నిపుణుల సూచనల మేరకే మేడిగడ్డ మరమ్మతులు
- మంత్రి శ్రీధర్ బాబు స్పష్టీకరణ

నేటి ఫోకస్ న్యూస్, మంథని-మార్చి2:

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మూడు నెలలు పూర్తి కాకముందే.. ఆరు గ్యారంటీల్లో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ, సబ్సిడీ గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్‌ను అమల్లోకి తీసుకొచ్చామని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. హామీల మిగతా 2లో..




## ఓటమికి జగన్ సిద్ధం..

- జనసేన-టిడిపిలతో వైసిపి షేక్
- రాష్ట్రంలో అరాచక పాలనకు చరమగీతం..
- రాష్ట్రప్రయోజనాల కోసమే జనసేనతో పొత్తు
- ఒక్క ఛాన్స్ అంటూ దోచేసారు
- ఎదరించిన వారిని అడ్డంగా నరికేశారు
- 40 ఏళ్ల రాజకీయంలో ఇంత అరాచకం చూడలేదు
- టిడిపి అధినేత చంద్రబాబు విమర్శలు



నేటి ఫోకస్ న్యూస్, నెల్లూరు-మార్చి2:

రాష్ట్రంలో జగన్ అరాచక పాలన అంతమొందించేందుకు మనమంతా ఒక్కటి కావాల్సి ఉందని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రప్రయోజనాల కోసమే మిగతా 2లో..



## హైదరాబాద్‌లో దారుణం..

- మ్యాన్‌హెూల్‌లోకి దిగి ముగ్గురు మృతి

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-మార్చి2:

మార్చి 1న హైదరాబాద్‌లోని కుల్సుంపురా వద్ద మ్యాన్‌హెూల్‌ను శుభ్రం చేస్తుండగా ఊపిరాడక ముగ్గురు పారిశుధ్య కార్మికులు మృతి చెందిన ఘటన నగరంలో కలకలం రేపింది. మృతులను ఎం శ్రీనివాస్ (40), వి.హన్మంత్ (42) ఎం. వెంకటేశ్వర్ రావు (40) గా గుర్తించారు. కుల్సుంపురా సబ్‌ఇన్‌స్పెక్టర్ బి. మన్మోహన్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. మార్చి 1న మిగతా 2లో..

## కంటోన్మెంట్ భూములు రాష్ట్రానికి అప్పగింత!

- కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం
- రక్షణశాఖ భూమిని బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-మార్చి2:

తెలంగాణ ప్రజలకు మరో కానుక ప్రకటించింది. హైదరాబాద్‌లోని బోయిన్‌పల్లి, తిరుమలగిరి ప్రాంతాల్లో ఇక ట్రాఫిక్ కష్టాలు మిగతా 2లో..

నిత్య నూతనంగా వెలువడుతూ..
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
సంచలన వార్తా కథనాలతో నిత్యం విశేష పాఠకాధరణ పొందుతున్న, నేటి ఫోకస్ న్యూస్ డిజిటల్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల వారిగా, నియోజకవర్గాల వారిగా, మండలాల వారిగా, మండలాల వారిగా బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, విలేకరులు కావలెలను.
ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు.
9848488596
FOCUS TV TELUGU

# హైదరాబాద్‌లో దారుణం.

(మొదటి పేజీ తరువాయి..)

శ్రీనివాస్ మ్యాన్‌హోల్ శుభ్రం చేయడానికి కవర్ తెరిచాడు. బ్యాలెన్స్ తప్పి అందులో పడిపోయాడు. శ్రీనివాస్‌ను కాపాడేందుకు తోటి కార్మికులు హన్మంత్, వెంకటేశ్వర్‌రావు మ్యాన్‌హోల్‌లోకి దిగారు. అయితే వారు విషవాయువు పీల్చి స్పృహతప్పి పడిపోయారు. దీంతో వీరు ముగ్గురు ప్రాణాలు కొల్పోయారు. కాగా.. వారిని ఆదుకునేందుకు ప్రయత్నించిన మరో కార్మికుడు జీవన్ రాజ్ విషవాయువు పీల్చడంతో అస్వస్థతకు గురయ్యాడు. బాధితులు అయ్యప్ప ఇన్‌ఫ్రా కాంట్రాక్టు ఏజెన్సీ రోజువారీ వేతనంపై పని చేస్తున్నారు. కాంట్రాక్ట్ ఏజెన్సీ అయ్యప్ప ఇన్‌ఫ్రా తమ కార్మికులకు శ్వాస మాస్క్‌లు అందించడంలో విఫలమైందని, ఇది ముగ్గురు వ్యక్తుల మరణానికి దారితీసిందని బాధిత కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు పారిశుధ్య కార్మికుల మృతిపై కాంట్రాక్టు ఏజెన్సీపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మేడిగడ్డపై ముందే ఎందుకు మేల్కోలేదు

(మొదటి పేజీ తరువాయి..)

అమలు భారాస నేతలకు కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. పెద్దపల్లి జిల్లా మంథనిలో 'గృహ జ్యోతి' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. రూ.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టుతో పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాలకు చుక్కనీరు రాలేదన్నారు. ఇప్పటికైనా భారాస నేతలు మేడిగడ్డను సందర్శించారు. ప్రాజెక్టు సురక్షితం కాదని మేం కాదు.. జాతీయ డ్యాం సేఫ్టీ అథారిటీ అధికారులే చెప్పారు. దీని నిర్మాణానికి రూపకల్పన చేసిన కేసీఆర్ క్షమాపణ చెప్పాలి. మేడిగడ్డ మరమ్మతులు నిపుణుల సూచన మేరకు జరుగుతాయి. వారు వీరు చెప్పారని.. సలహాలపై మరమ్మతులు చేపడితే ప్రాజెక్టు మళ్లీ కుంగిపోతుంది. ఇంజినీర్లు, నిపుణుల సూచనల కోసం ప్రభుత్వం వేచిచూస్తుందని శ్రీధర్‌బాబు తెలిపారు. రాజకీయంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లేందుకు కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు కేటీఆర్, బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు వెళ్లాయని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ప్రాజెక్ట్ సందర్శనలో కనీసం భూ నిర్వాసితుల సమస్యలపై ఎందుకు మాట్లాడ లేదన్నారు. మేడిగడ్డ నష్టానికి కేసీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారంలో ఉండగా కాళేశ్వరం ప్రాజెక్ట్ రక్షణ, మరమ్మత్తుల కోసం చర్యలు ఎందుకు చేపట్టలేదో కేటీఆర్ ప్రజలకు చెప్పాలన్నారు. ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందలేన్నారు. ప్రాజెక్ట్ రక్షణ చర్యలపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ ఇంజినీర్ల సూచనలతో ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. విడతల వారీగా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు. మంథని వద్ద రెండు జిల్లాల్లో పరిధిలో గోదావరిపై బ్రిడ్జి నిర్మిస్తున్నామన్నారు.

## కంటోన్మెంట్ భూములు

# రాష్ట్రానికి అప్పగింత!

(మొదటి పేజీ తరువాయి..)

తీరనున్నాయి. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని రోడ్లను విస్తరించేందుకు వీలుగా తెలంగాణ ప్రభుత్వానికి భూములు ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. తెలంగాణలో ప్రజాసౌకర్యం కోసం సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలోని 175 ఎకరాల రక్షణశాఖ భూమిని రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం కారణంగా.. 44వ నెంబరు జాతీయ రహదారి (కామారెడ్డి మార్గంలో), ఒకటో నెంబరు రాష్ట్ర రహదారి (సిద్దిపేట మార్గంలో) ఎలివేటెడ్ కారిడార్లు, టన్నెళ్ల నిర్మాణం ద్వారా ప్రజలకు చాలా సౌకర్యం కలగనుంది. మౌలికవసతుల కల్పన ద్వారా ప్రజాజీవనాన్ని సులభతరం చేసేందుకు గత పదేళ్లుగా ప్రధానమంత్రి మోదీ దేశ ప్రజలకు అందిస్తున్న గ్యారంటీకి ఇదొక ఉదాహరణ అంటూ కొనియాడారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. కంటోన్మెంట్ బోర్డు భూములు ఇచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు కేంద్ర మంత్రి. అసలు జంటనగరాల్లో కంటోన్మెంట్ కలహం ఈ నాటిది కాదు. ఏళ్లుగా అక్కడి ప్రజలు నరకం చూస్తున్నారు. ఎప్పుడూ రోడ్లు మూస్తారో తెలియదు. ఎప్పుడు తెరుస్తారో తెలియదు. వాళ్లు చెప్పిందే శాసనం. చేసిందే శాసనం అన్నట్టుగా ఉంటుంది పరిస్థితి. కంటోన్మెంట్ రోడ్లు తెరిస్తే భాగ్యం.. లేదంటే చుట్టుపక్కల జనాల దౌర్భాగ్యం. కంటోన్మెంట్ రహదారులు తెలిచి ఉంటే ఎర్లీ జర్నీ లేదంటే లేట్ జర్నీ. దీనికి అలవాటు పడిపోయారు జనం. గతంలో కంటోన్మెంట్ ఏరియాపై రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల మధ్య మాటల తూటాలు సైతం పేలాయి. దాదాపు 10వేల ఎకరాలు విస్తరించిన కంటోన్మెంట్ ఏరియాలో మూడు వేల ఎకరాల స్థలంలో సాధారణ ప్రజలు నివాసం ఉంటున్నారు. మిగతా ఏడు వేల ఎకరాల స్థలం ఆర్మీ, రైల్వే, కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలో ఉంటుంది. రోజు లక్ష మంది వరకు కంటోన్మెంట్ రోడ్ ద్వారా ప్రయాణం చేస్తుంటారు. నగరం నడిబొడ్డున ఉన్నా అభివృద్ధికి మాత్రం చాలా ఉన్నామని కంటోన్మెంట్ పరిసర ప్రజలు చెబుతున్నారు. ప్రజా సమస్యలను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం ముందుకొచ్చింది. కంటోన్మెంట్ పరిధిలోని భూములను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగిస్తూ నిర్ణయం తీసుకుంది.

# టీఎస్ఆర్టీసీకి అవార్డుల పంట

- పలు కేటగిరీల్లో ఆర్టీసికి ఐదు జాతీయస్థాయి అవార్డులు
- హర్షం వ్యక్తం చేసిన మంత్రి పొన్నం, ఎండి సజ్జనార్

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-మార్చి2:

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ టీఎస్ఆర్టీసీకి జాతీయస్థాయి అవార్డుల పంట పండింది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన అసోసియేషన్ ఆఫ్ స్టేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ అండర్‌టేకింగ్స్ ప్రతి ఏటా అందించే ప్రతిష్టాత్మక నేషనల్ బస్ ట్రాన్స్‌పోర్ట్ ఎక్స్‌లెన్స్ అవార్డులు సంస్థకు వరించాయి. 2022-23 ఏడాదికి గానూ రహదారి భద్రత, ఇంధన సామర్థ్య నిర్వహణ, సిబ్బంది సంక్షేమం, సాంకేతికత వినియోగం, తదితర కేటగిరిల్లో ఈ జాతీయ స్థాయి పురస్కారాలు టీఎస్ఆర్టీసీకి దక్కాయి. రహదారి భద్రతలో ప్రథమ బహుమతి, ఇంధన సామర్థ్య నిర్వహణ మొఫిషిల్ విభాగంలో ప్రథమ, అర్బన్ విభాగంలో ద్వితీయ బహుమతిని టీఎస్ఆర్టీసీ కైవసం చేసుకుంది. సిబ్బంది సంక్షేమం, ఉత్పత్తి కేటగిరిలో ప్రథమ, సాంకేతికత ద్వారా ప్రయాణికులకు మెరుగైన సేవలందించినందుకు గాను మరో ప్రథమ బహుమతిని టీఎస్ఆర్టీసీ గెలుచుకుంది. ఐదు అవార్డులను న్యూఢిల్లీలో ఈ నెల 15న టీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులకు అందజేస్తున్నట్లు ఏఎస్ఆర్‌టీయూ ప్రకటించింది. టీఎస్ఆర్టీసీ 5 జాతీయ స్థాయి అవార్డులు గెలుచుకోవడం పట్ల రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. సిబ్బంది నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో పనిచేయడం వల్లే సంస్థకు ఈ పురస్కారాలు దక్కాయని ఆయన అన్నారు. అవార్డులు వచ్చేలా కృషిచేసిన ఆర్టీసీ అధికారులు, సిబ్బందిని అభినందించారు.

# బీజేపీ లోక్‌సభ సైరన్

(మొదటి పేజీ తరువాయి..)

లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితాను బీజేపీ అధిష్ఠానం ప్రకటించింది. 195 మంది అభ్యర్థులు మొదటి జాబితాలో చోటుచేసు కున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వారణాసి నుంచి మరోసారి పోటీ చేయనున్నారు. అమిత్‌షా గుజరాత్ గాంధీనగర్ నుంచి, సుష్మా స్వరాజ్ కుమార్తె బాన్సుర స్వరాజ్ న్యూఢిల్లీ నియోజక వర్గం నుంచి పోటీ చేయనున్నారు. 34 మంది కేంద్ర మంత్రులు ఈ జాబితాలో చోటుచేసుకు న్నారు. పార్టీ ప్రధాన కార్యాలయంలో అభ్యర్థుల తొలి జాబితాను బీజేపీ నేతలు ప్రధాన కార్యదర్శి వినోద్ తావడే విడుదల చేశారు. 16 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన 195 స్థానాలకు అభ్యర్థులను సెంట్రల్ ఎలక్షన్ కమిటీ మీటింగ్‌లో ఖరారు చేసినట్టు తావడే తెలిపారు. బీజేపీ అభ్యర్థుల తొలి జాబితాలో 28 మంది మహిళలు, 47 మంది యువకులు, 18 గిరిజన తెగల అభ్యర్థులు ఉన్నారు. పశ్చిమబెంగాల్ నుంచి 26 మంది అభ్యర్థులను ప్రకటించగా, మధ్యప్రదేశ్ నుంచి 24 స్థానాలు, గుజరాత్ నుంచి 15 స్థానాలు, రాజస్థాన్-15, కేరళ-12, తెలంగాణ-9 మంది, ఢిల్లీ-5, జమ్మూ-2, ఉత్తరాఖండ్-2, గోవా-1, త్రిపుర-1, అండమాన్ 1 స్థానానికి అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. ఎన్డీయేకు 400 సీట్ల లక్ష్యంగా బీజేపీ ముందుకు వెళ్తుందని, బీజేపీకి 370కి పైగా సీట్లు వస్తాయని ఈ సందర్భంగా తావడే, అర్జున్ పాండే ధీమా వ్యక్తం చేశారు. మళ్లీ మోదీ నేతృత్వంలోనే బీజేపీ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నట్టు చెప్పారు. లోక్‌సభ ఎన్నికల అభ్యర్థుల జాబితాపై ఇన్నాళ్ల సస్పెన్స్‌కి తెర దించుతూ బీజేపీ ఫస్ట్ లిస్ట్‌ని విడుదల చేసింది. 195 అభ్యర్థులతో కూడిన ఈ జాబితాని వినోద్ తావడే విడుదల చేశారు. ఈ లిస్ట్‌లో మొత్తం 34 మంది మంత్రులున్నారు. 57 మంది ఓబీసీలకు అవకాశమిచ్చింది. అరుణాచల్ ప్రదేశ్ నుంచి కిరణ్ రిజిజు బరిలోకి దిగనున్నారు. ఉత్తర ఢిల్లీ నుంచి మనోజ్ తివారి పోటీ చేయనున్నారు. గుజరాత్‌లోని పోరుబందర్ నుంచి మన్‌సుఖ్ మాండవియ, అసోంలోని దిబ్రుఘర్ నుంచి శర్వానంద్ సోనోవాలా పోటీ చేస్తారని వినోద్ తావడే వెల్లడించారు. జమ్ముకశ్మీర్‌లోని ఉదంపూర్ నుంచి జితేంద్ర సింగ్ పోటీ చేయనున్నారు. త్రిసూర్ నుంచి సురేశ్ గోపీ, పథనం తిట్ట నుంచి ఏకే ఆంటోని బరిలోకి దిగనున్నారు. మధ్యప్రదేశ్‌లోని గుణ నియోజకవర్గం నుంచి జ్యోతిరాదిత్య సింధియా, విదిశా నియోజకవర్గం నుంచి శివరాజ్ సింగ్ చౌహాన్ పోటీ చేయనున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి వారణాసి నుంచే బరిలోకి దిగనున్నారు. ఎప్పటిలాగే అమిత్ షా గుజరాత్‌లోని గాంధీనగర్ నుంచి పోటీ చేయనున్నారు. దాదాపు 15 రోజులుగా ఈ జాబితాపై మేధోమథనం చేస్తోంది అధిష్ఠానం. ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, అమిత్ షా ప్రత్యేకంగా సమావేశమయ్యారు. జాబితాని పూర్తిగా పరిశీలించి ఆ తరవాత ఆమోద ముద్ర వేశారు.

### బిజెపి జాబితాలో 9మందికి ఛాన్స్..

రాబోయే లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ శనివారం తొలి విడత అభ్యర్థులను ప్రకటించగా ముగ్గురు సిట్టింగ్ ఎంపిలకు తిరిగి అవే స్థానాలు దక్కాయి. ఈటెల రాజేందర్ మల్కాజిగిరి నుంచి సీటు దక్కించుకున్నారు. మెదక్‌పై రఘునందన్ రావు విషయంలో స్పష్టత రావాల్సి ఉంది. లోక్‌సభ ఎన్నికలకు బీజేపీ ప్రధాన కార్యదర్శి జాబితాను ఢిల్లీలో విలేకరుల సమావేశంలో ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో 400 సీట్లే లక్ష్యంగా పని చేయనున్నట్లు వినోద్ తావ్‌డే పేర్కొన్నారు. 195 లోక్‌సభ స్థానాలకు తొలి జాబితా ప్రకటించిన బీజేపీ.. ఇందులో తెలంగాణ నుంచి తొమ్మిది మందికి అవకాశం దక్కింది. ముగ్గురు సిట్టింగ్ ఎంపీలు సికింద్రాబాద్ ఎంపీ జీ కిషన్‌రెడ్డి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు అవకాశం కల్పించింది. మల్కాజ్‌గిరి నుంచి ఈటెల రాజేందర్, హైదరాబాద్ మాధవీలత, భువనగిరి బూర నర్సయ్య గౌడ్, నాగర్ కర్నూల్ భరత్ ప్రసాద్, జహీరాబాద్ బీబీ పాటిల్, చేవెళ్ల కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి అవకాశం కల్పించింది. భరత్ ప్రసాద్ ఎంపి రాములు తనయుడు. బిబి పాటిల్ నిన్ననే బిజెపిలో చేరారు.

## అంగన్‌వాడీల్లో

# బయోమెట్రిక్, సీసీ కెమెరాలు

(మొదటి పేజీ తరువాయి..)

రాష్ట్రంలోని 35వేల అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం దుర్వినియోగం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించా రు. ఈ మేరకు అంగన్‌వాడీల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారు లకు బయోమెట్రిక్ హాజరు విధానాన్ని అమలు చేయాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. రాష్ట్రంలో 12,315 అంగన్‌వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో ఉన్నాయని, వాటికి శాశ్వత ప్రాతిపదికన సొంత భవనాలను నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. ఉపాధి హామీ పథకం నిధులను జోడించి మొదటి ప్రాధాన్యతగా అంగన్‌వాడీ భవన నిర్మాణాలు చేప్రట్టాలన్నారు. రాష్ట్రమంతటా ఎక్కడ చూసినా ఒకేలా అంగన్‌వాడీ కేంద్రాల బ్రాండింగ్ ఉండాలని.. ఇందుకోసం ప్రత్యేక డిజైన్ రూపొందించాలని సూచించారు. అవసరమైతే ఆరేళ్ల లోపు చిన్నారులకు ప్రీప్రైమరీ విద్యను అంగన్‌వాడీ కేంద్రాల్లోనే అందించేందుకు ఉన్న సాధ్యాసాధ్యాలను పరిశీలించాలన్నారు. మహిళా శిశుసంక్షేమ శాఖ పథకాలను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఆరు నెలలకోసారి ప్రత్యేక వారోత్సవాలు నిర్వహించి విస్తృతంగా ప్రచారం చేయాలని సీఎం రేవంత్ ఆదేశించారు. ఇక దివ్యాంగులకు విద్య, ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్లను పక్కాగా అమలు చేయాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో మరిన్ని వృద్ధాశ్రమాల ఏర్పాటుకు కార్పొరేట్ సంస్థల సహకారం తీసుకోవాలన్నారు. సమీక్షలో మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, సీఎస్ శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చెందుతున్న భారత్‌కు మోడీ గ్యారెంటీ

- మేనిఫెస్టో రూపకల్పన కోసం ప్రజాభిప్రాయం
- పోస్టర్‌ను ఆవిష్కరించిన కిషన్ రెడ్డి

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-మార్చి2:

అభివృద్ధి చెందుతున్న భారతావనికి మోదీ గ్యారంటీ.. మరోసారి మన మోదీ సర్కార్ పోస్టర్ ను బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి ఆవిష్కరించారు. వచ్చే ఎన్నికల కోసం రూపొందించే మేనిఫెస్టో కోసం ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తాం అని కిషన్ రెడ్డి అన్నారు. ప్రజల ఆలోచనల మేరకు దేశాన్ని ముందుకు తీసుకెళ్లే ప్రయత్నంలో భాగంగా అభిప్రాయ సేకరణ కోసం రూపొందించిన వికసిత్ భారత్ సంకల్ప పత్రంను ఆవిష్కరించారు. బీజేపీ జాతీయ మహాసభల సందర్భంగా వచ్చే 5 సంవత్సరాలకుగానూ ఒక ఎజెండాను రూపొందించాలని నిర్ణయించారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ స్వతంత్రంగా 370 సీట్లు, మిత్రపక్షాలతో కలిసి ఎన్డీయేకు 400 సీట్లను చేరుకోవడమే లక్ష్యం అని కిషన్ రెడ్డి అన్నారు . విజయ సంకల్ప యాత్రకు రాష్ట్రవ్యాప్తంగా మంచి స్పందన వస్తోందని, తెలంగాణలో మెజారిటీ సీట్లు సాధించి కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వంలో ప్రజల భాగస్వామ్యం ఉండాలని ఆశిస్తున్నారు. బీజేపీ జెండాను చూడగానే ప్రజలే స్వచ్ఛందంగా.. 'ఇదే మన మోదీ గ్యారంటీ' అని చెబుతున్నారని పేర్కొన్నారు. విజయసంకల్ప యాత్ర 5 విభాగాలుగా కొనసాగుతోందని కిషన్ రెడ్డి తెలిపారు. కొమురంభీమ్ క్లస్టర్, శ్రీ రాజరాజేశ్వర క్లస్టర్, భాగ్యలక్ష్మి క్లస్టర్, కాకతీయ- భద్రకాళి క్లస్టర్, కృష్ణమ్మ క్లస్టర్ల వారీగా రాష్ట్రవ్యాప్తంగా విజయసంకల్ప యాత్రలు జరుగుతున్నాయి. బీజేపీ యాత్రలలో జాతీయ నేతలు, కేంద్రమంత్రులు, బీజేపీ ముఖ్యమంత్రులు, అనేక మంది నాయకులు యాత్రలో పాల్గొన్నారు. గత పదేళ్లలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, విప్లవాత్మక నిర్ణయాలు, సాధించిన ప్రగతిని ప్రజల ముందు వివరిస్తున్నాం.. రెట్టింపు ఉత్సాహంతో యాత్రను నిర్వహిస్తున్నామని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా, అన్ని వర్గాల ప్రజలు ఆశించినట్లుగా 2047లో భారత్ అభివృద్ధి చెందిన దేశంగా, విశ్వగురు స్థానంలో నిలిపేలా కృషిచేయాలన్నారు. అవినీతి రహిత ప్రభుత్వం, నిస్వార్థంగా సేవ చేసే నాయకత్వం, అన్ని రంగాల్లో విద్య, వైద్యం సౌకర్యాలను మెరుగుపర్చి, ఉపాధి అందరికీ అందుబాటులో ఉండాలన్నారు.

# ఓటమికి జగన్ సిద్ధం..



(మొదటి పేజీ తరువాయి..)

జనసేనతో కలసి పొత్తులు పెట్టుకున్నామని, దీనిని కూడా వైసిపి జీర్ణించుకోవడం లేదన్నరు. ఒక్క ఛాన్స్ అంటూ వచ్చి ఎపిని జగన్ దోచుకున్నారని మండిపడ్డారు. నెల్లూరు జిల్లాలో వైకాపా కీలక నేత వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆయన సతీమణి ప్రశాంతి రెడ్డి తెదేపాలో చేరారు. తెదేపా అధినేత చంద్రబాబు సమక్షంలో వారిద్దరూ పసుపు కండువా కప్పుకొన్నారు. ఇటీవల వైకాపాకు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ప్రభాకర్‌రెడ్డితో పాటు నెల్లూరుకు చెందిన పలువురు కార్పొరేటర్లు, సర్పంచులు తెదేపాలో చేరారు. నెల్లూరు పీవీఆర్ కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి భారీగా తెదేపా-జనసేన కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి చంద్రబాబు మాట్లాడారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అజాత శత్రువు. ఆయన.. ప్రజా సేవకు మారుపేరు. యుద్ధానికి సై అంటూ అంతా ముందుకొస్తున్నారు. వేమిరెడ్డి రాకతో సునాయాసంగా గెలవబోతున్నాం. ప్రజలకు సేవ చేసే ఏకైక ఉద్దేశంతోనే వేమిరెడ్డి పార్టీలోకి వచ్చారు. నెల్లూరు కార్పొరేషన్ మొత్తం ఖాళీ అయింది. పార్టీలోకి వస్తున్న ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా స్వాగతం పలుకుతున్నా. రాజకీయాలకు గౌరవం తెచ్చే వ్యక్తులను పార్టీలోకి స్వాగతిస్తున్నా. ప్రశ్నించిన వారిని వేధించడమే సీఎం జగన్ పనిగా పెట్టుకున్నారు. మనమంతా బానిసలం.. ఆయన రారాజు.. అనుకుంటున్నారు. ఎవరైనా ఆయన్ను వ్యతిరేకించినా.. చేసింది తప్పని చెప్పినా.. ఇక వారి పని అయిపోయినట్లే. అలా ప్రశ్నించినందుకే సొంత పార్టీ నేతలకు సైతం వేధింపులు తప్పలేదు. సీఎం జగన్ అవలంబిస్తోన్న తీరును చూస్తే చాలా బాధేస్తోంది. వ్యక్తులు, ప్రజాస్వామ్యానికి గౌరవం ఇచ్చే పార్టీ తెదేపా. అహంకారంతో ఇష్టానుసారం రాష్ట్రాన్ని నాశనం చేసిన వ్యక్తిని ఇంటికి పంపించాల్సిన సమయం వచ్చింది. ఆ బాధ్యత మన అందరిపైనా ఉంది. ఇది ఏ ఒక్కరి కోసమో కాదు. ఐదు కోట్ల ప్రజానీకం, భావితరాల భవిష్యత్తు కోసం జగన్‌ను గద్దె దించాలి. రాష్ట్రం, ప్రజలపై ఎలాంటి గౌరవం లేని వ్యక్తి సీఎంగా ఉండేందుకే ఏమాత్రం అర్హత లేదు. ఆయన విధానాలు నచ్చక వాళ్ల నేతలే పార్టీకి బైబై అంటున్నారు. కార్యకర్తలు తిరుగుబాటు చేసే పరిస్థితికి వచ్చారు. ఈ ముఖ్యమంత్రికి భంగపాటు తప్పదు. వెయ్యి శాతం చెబుతున్నా.. రాష్ట్రంలో రాబోయేది తెదేపా-జనసేన ప్రభుత్వమే' అని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. ఇది ప్రారంభం మాత్రమే. ఎన్నికల నోటిఫికేషన్ రావడంతోనే ఉద్ధృతమైన తిరుగుబాటు మొదలవుతుంది. వైకాపా నాయకులు రోడ్డుమీద తిరగాలంటే భయపడే పరిస్థితి వస్తుంది. ఇప్పటివరకు విశాఖను దోచేసిన వ్యక్తిని నెల్లూరుకు పంపిస్తున్నారు. అక్కడ మొత్తం ఊడ్చేశారు.. ఇప్పుడు నెల్లూరుకు వస్తే ఇక్కడా ఏమీ మిగలదు. తనకు ఎవరూ ఎదురు ఉండొద్దనే నియంతృత్వ ధోరణిలో జగన్ ముందుకెళ్తున్నారు. దోచుకున్న డబ్బుతో ఎక్కడ పడితే అక్కడ సిద్ధం.. సిద్ధం.. అని ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు ఏర్పాటు చేసుకుంటున్నారు. మొదట్లో సిద్ధం అంటే అర్థం కాలేదు. ఆ తర్వాత ఆలోచిస్తే... ఓడిపోయేందుకే జగన్ 'సిద్ధం' అని అంటున్నట్లు అర్థమైందని చంద్రబాబు ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి జగన్ విధానాలతో ప్రజల్లోనే కాదు, వైసీపీ కార్యకర్తల్లోనే తిరుగుబాటు మొదలైందని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఈ సందర్భంగా అన్నారు. వెయ్యికి వెయ్యి శాతం టీడీపీ జనసేన కూటమి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఇది ఆరంభం మాత్రమే అని.. ఎన్నికల కోడ్ వచ్చాక ఇంకా మార్పు వస్తుందని తెలిపారు. వైసీపీ రౌడీలని రోడ్లపై తరిమికొట్టే రోజులు వస్తున్నాయన్నారు. విశాఖపట్నాన్ని దోచేసిన వ్యక్తి విజయసాయిని నెల్లూరుకి పంపిస్తున్నారన్నారు. దోచుకున్న డబ్బుతో సిద్ధం అంటూ హోర్డింగులా? అంటూ మండిపడ్డారు. ఇన్నాళ్ల రాజకీయాల్లో ఎన్నడూ చూడలేదని.. దేనికి సిద్ధం... ఓడిపోవడానికి సిద్ధమా అని ప్రశ్నించారు. 85 మంది జాబితా విడుదల చేసి కిందాపైనా పడుతున్నారు. ఒకాయనకి అధికారంలో ఉన్నప్పుడు బట్టలు కూడా నిలవలేదు.. తంతే నరసరావుపేటలో పోయిపడ్డాడు. బుల్లెట్ దిగిందా? లేదా? పల్నాడులో తంతే చెన్నైకి పోతాడు. ఎంపీలు, ఎమ్మెల్సీలు తమ పదవులకంటే రాష్ట్ర భవిష్యత్తు ముఖ్యమని వచ్చేస్తున్నారు. గంగాధర్ నెల్లూరులో డిప్యూటీ సీఎంని మార్చారు. మంగళగిరిలో ఇప్పటికి ముగ్గురుని మార్చారు. ఇలాంటి పరిస్థితులు చూశామా? జగన్ ఒక మోసగాడు. తప్పుడు లెక్కలతో మోసం చేస్తున్నాడు. సీఎం సభల నుంచి జనం పారిపోకుండా పోలీసుల కాపాలనా?. ఆయన హెలికాప్టర్ లో వస్తే కింద ట్రాఫిక్ ఆపేస్తారు. చెట్లు నరికేస్తారు. ఊరికో సైకోని తయారు చేశారు. మొన్ననే సోమిరెడ్డిపై ఒక సైకో గడ్డపారతో హత్యాయత్నానికి పాల్పడ్డాడు. టీడీపీ అధికారంలోకి వచ్చిన రెండు గంటల్లో రౌడీల ఆటకట్టిస్తాం. వివేకా హత్య కేసు అయిదేళ్లుగా ఎందుకు తేలడం లేదు?. నిన్ననే చెల్లెలు అడిగింది. సమాధానం చెప్పడానికి సిద్ధమా? గొడ్డలిపోటుని గుండెపోటని ఎందుకు చెప్పావ్?... నీకూ సంబంధం ఉంది కాబట్టే గుండెపోటని చెప్పావు. సొంత చెల్లెలు షర్మిలాకి ఆస్తిపాస్తులు ఇవ్వలేదు. ఎన్నికలకి ముందు గెలుపు కోసం వాడుకుని టిష్యూపేపర్‌లా తీసిపారేశాడు. నీ సొంత సోదరి, నీ తల్లి... నీ చె÷-లలెలు మీద నీచంగా సోషల్ మీడియాలో పోస్టింగులు పెడతారా? కనీసం ఖండించారా? ఇంత నీచమైన, దగాకోరు రాజకీయాలా? నేరస్థులు, నేర స్వభావం ఉండేవారు ఎంత నీచానికైనా దిగజారితే పరిస్థితులు ఇలాగే ఉంటాయి' టీడీపీ అధినేత వ్యాఖ్యలు చేశారు. మొన్న ఓ వ్యక్తి లారీ ఓనర్‌గా ఉండేవాడు క్లీనర్‌గా మారాడు. మరో వ్యక్తి అప్పులపాలై హోటల్ అమ్ముకుని, తోపుడు బండి పెట్టుకున్నాడు. రంగనాయకమ్మ ప్రశ్నించినందుకు తీవ్ర ఇబ్బందులు పెట్టారు. గుంటూరు వదిలిపెట్టి హైదరాబాదుకి వెళ్లి పొట్ట పోసుకుంటుంది. చాలా మందిని వీళ్లే చంపేశారు. ఒక్క పల్నాడులో 30 మందిని హతమార్చారు. మంచినీరు అడిగినందుకు ఓ మహిళని ట్రాక్టర్ తో తొక్కించి హతమార్చారు. మాస్క్ అడిగినందుకు డాక్టర్ సుధాకర్ ని వేధించి చంపేశారు. ఈరోజు కులాలని రెచ్చగొడుతున్నారు. టీడీపీ - జనసేన పొత్తుపెట్టుకుంటే వైసీపీకి బాధొచ్చింది. రాష్ట్రం కోసం పొత్తుపెట్టుకుంటే తప్పేంటి?. ఎవరికీ ఇవ్వని గౌరవం పవన్ కళ్యాణ్‌కు, జనసేన శ్రేణులకు ఇస్తున్నాం. కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి కలిగాచుకునే రకం వీళ్లు. ఒక్కఛాన్స్ అంటూ ముద్దులు పెట్టి, ఇప్పుడు పిడిగుద్దులు గుద్దుతున్నారు. ఏ ఒక్క వర్గమైనా ఆనందంగా ఉన్నారా? అన్ని రంగాలు, అన్ని కులాలు దెబ్బతిన్నారు. నెల్లూరు జిల్లా రాజకీయ చైతన్యం ఉండే జిల్లా. రెడ్లకి న్యాయం చేసి గౌరవంగా చూసి ఉంటే నలుగురు రెడ్లు టీడీపీకి వస్తారా? అని చంద్రబాబు ప్రశ్నలు కురిపించారు. నెల్లూరు జిల్లాలో గనులు దోచేశారని... ఇసుక, సిలికా వంటివి మొత్తం దోచుకున్నారని ఆరోపించారు. నలుగురు రెడ్లు పెద్దిరెడ్డి, సజ్జల, సుబ్బారెడ్డి, విజయసాయి తప్పించి మరెవరు బాగుపడలేదన్నారు. ఉమ్మడి నెల్లూరులో పదికి పది గెలిపించడానికి టీడీపీ, జనసేన కార్యకర్తలు ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని కోరారు. పాలూ నీళ్లులా కలిసి పోయారన్నారు. మాజీ మంత్రి నారాయణను ఎన్ని ఇబ్బందులు పెడుతున్నారో చూస్తున్నామని.. గట్టిగా పోరాడుతున్నారని తెలిపారు. సర్వే రిపోర్టులు చూస్తే... వీపీఆర్‌కు మంచి ఫలితాలొచ్చాయన్నారు. 99 సీట్లు కేటాయించాక, తాడేపల్లి కొంపలో భయపడిపోయారన్నారు. తాడేపల్లి మొత్తం షేక్ అవుతోందని.. అభ్యర్థులని మార్చేస్తున్నారని.. ఏ ఒక్కరూ గెలిచే పరిస్థితులు లేవన్నారు. అధికారులు తప్పుడు పనులు చేస్తే, జగన్‌తో పాటే ఇబ్బందులు పడతారని చంద్రబాబు నాయుడు వెల్లడించారు.

# చిన్నన్న నీకిది తగునా?

- బీఆర్ఎస్ వారిని చేర్చుకోవడంలో ఆంతర్యమేంటి?
- స్థానిక సంస్థల ఎన్నికలకు బి-ఫామ్‌లు ఇచ్చేది ఎమ్మెల్యేనే..
- విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నేతలు..



నేటి ఫోకస్ న్యూస్, వనపర్తి -(జి.శ్రీనివాస యాదవ్ జగత్ పల్లి):

పదేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఊళ్ళో పెళ్ళికి కుక్కల హడావిడిగా బిఆర్ఎస్ నాయకులు పోటీ పడుతున్నారని సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ మార్కెట్ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే మేఘారెడ్డి నివాసంలో పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయనతో పాటు సమన్వయకర్త లక్కాకుల సతీష్ కుమార్ కౌన్సిలర్ బ్రహ్మం చారిలు మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పదవులు అనుభవించి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేసిన ఆ పార్టీ నాయకులను రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి చేర్చుకోవడం సరైనది కాదన్నారు. కార్యకర్తల మధ్య చిచ్చుపెట్టేలా వ్యవహారించొద్దని అందరినీ కలుపుకొని పోవాలని హితవు పలికారు. పక్క నియోజకవర్గమైన కొల్లాపూ ర్‌లో గత ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున హర్షవర్ధన్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి బిఆర్ఎస్ లో చేరితే అదే పార్టీలో ఉన్న నాటి మాజీ మంత్రి జూపల్లి కృష్ణా రావు ఎక్కడా కూడా చేరికలను ప్రోత్సహించలేదని స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులకు బి ఫామ్ లు కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. వనపర్తి నియోజకవర్గంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థులకు ఎమ్మెల్యే మేఘారెడ్డి నే బి ఫామ్ లు ఇస్తారని ఆ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. ఒకప్పుడు కొ డుకును రాజకీయాల్లోకి తెచ్చి భవిష్యత్తును నాశనం చేయలేనని చెప్పిన చిన్నారెడ్డి ఇప్పుడు కొడుకు కోసం రాజకీయ విలువలకు తిలోదకాలిస్తున్నారని మండిపడ్డారు. చిన్నారెడ్డి వనపర్తి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటినుంచి చీర్ల కృష్ణయ్య, బి. లక్ష్మయ్య, శంకర్రావు, శంకర్ ప్రసాద్, తాను ఇలా ప్రతి ఒక్కరిని ఉపయోగించుకుంటూ రాజకీయ భవిష్యత్తును పదిలం చేసుకున్నారే తప్పితే పార్టీలో ఉన్న నాయకులను కార్యకర్తలను పెద్దగా ఎదగనివ్వలేదని మండిపడ్డారు. నిన్న మొన్న వచ్చిన కొడుకుకు మాత్రం జాతీయస్థాయిలో పదవి కట్టబెట్టారని గుర్తు చేశారు. పిండాకూడు తినే వ్యక్తిగా అభివర్ణించిన నిరంజన్ రెడ్డి మీరు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు కాగానే శుభాకాంక్షలు తెలపడంలో ఆంతర్యం ఏమిటని అలాగే ఆయన గత ప్రభుత్వంలో మంత్రి అయినప్పుడు మీరు ఎందుకు శుభాకాంక్షలు చెప్పలేదని ప్రశ్నించారు. ఖిల్లా గణపురం మండలంలో మిమ్మల్ని వెంటాడి కొట్టిన నాయకులను తిరిగి కాంగ్రెస్లోకి తెచ్చేందుకు తహతహలాడుతున్నావని ఆ సమయంలో నీ పక్కన మేము ఉండి తన్నులు తిన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ కుమార్ మాట్లాడుతూ చిన్నారెడ్డి వనపర్తి లో కుటిల రాజకీయాలకు తెరతీస్తున్నారని అది ఏ మాత్రం కాంగ్రెస్ పార్టీకి మంచిది కాదన్నారు. నియోజకవర్గంలో చిన్నారెడ్డి నిలబడితే గెలవడం కష్టమని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ బచావో చిన్నారెడ్డి హటావో అంటూ గాంధీభవన్ ముందు నిరసన కార్యక్రమాలు చేపట్టడం వల్లనే వనపర్తి లో నూతన అభ్యర్థి మేఘారెడ్డిని గెలిపించుకున్నామని తెలిపారు. మేఘా రెడ్డి ఎమ్మెల్యే కావడంతో చిన్నారెడ్డి ఇప్పటికి జీర్ణించుకోలేక బిఆర్ఎస్ లో మొన్నటి వరకు పదవులు అనుభవించిన కాంగ్రెస్ ద్రోహులను పార్టీలో చేర్చుకునే కార్యక్రమం పెట్టుకున్నాడని విమర్శించారు. అవినీతిపరులైన రైస్ మిల్ యజమాని, ఓ ఇరిగేషన్ అధికారిని కాపాడేందుకు సెక్రటేరియట్ వేదికగా ప్రయత్నాలు చేయడం దుర్మార్గమని దుయ్యబట్టారు. కౌన్సిలర్ బ్రహ్మం చారి మాట్లాడుతూ వనపర్తి లో చిన్నారెడ్డి, మెగా రెడ్డి, శివసేనారెడ్డిల వర్గాలను తయారు చేయవద్దని అందుకు చిన్నారెడ్డి నాంది పలకవద్దని హితవు పలికారు. వనపర్తి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే మేఘారెడ్డితో కలిసి రావాలని నవంబర్ 30 లోపు కాంగ్రెస్ పార్టీకి పనిచేసిన వారే అసలైన కాంగ్రెస్ వాదులుగా తాము భావిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు వెంకటేష్, జయసుధ మధు గౌడ్, సుమిత్ర యాదగిరి, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, నాయకులు యాపర్ల రామ్ రెడ్డి, బొంబాయి మన్యంకొండ, డి. వెంకటేష్, వినోద్ ఈరపోగు శ్రీనివాసులు సురేష్ కిరణ్ శశాంక్ సాగర్ శేఖర్ రెడ్డి రఘు యాదవ్ తిరుపతయ్య చంద్రయ్య అస్లాం రఫీ మన్సూర్ జాంగిర్ సమీర్ టిల్లు సోఫీ నవీన్ ఫజిల్ ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహ చికెన్ పరిశ్రమపై చర్యలు తీసుకోవాలి

- పెద్దమందడి మండలం వెల్టూరులో 1.25 ఎకరాలు కబ్జా
- శంకరసముద్రం నుంచి డెడ్ స్టోరేజీ వాడుకుంటున్న కంపెనీ..
- అయిదు నెలల క్రితమే ముగిసిన నీటి తరలింపు అగ్రిమెంట్ గడువు
- భూకబ్జాలు, జలదోపిడీతో దౌర్జన్యం..
- జల, వాయు కాలుష్యంతో ఇబ్బంది పడుతున్న జనం..
- కలుషితమైన నీరు తాగి పలువురికి క్యాన్సర్, ఇతర రోగాలు..
- నిబంధనలకు తూట్లు పొడుస్తూ.. ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న కంపెనీని మూసివేయాలి
- బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్):

ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తూ భూ కబ్జాలు, జల దోపిడీతో దౌర్జన్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న స్నేహ చికెన్ కంపెనీపై చర్యలు తీసుకోవాలని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ మానవ హక్కుల కమిషన్ కు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు శనివారం హైదరాబాద్ నాంపల్లి లోని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సంధర్భంగా రాచాల మాట్లాడుతూ మహబూబ్ నగర్, వనపర్తి జిల్లాల సరిహద్దు ప్రాంతంలో కొన్నేళ్ల క్రితమే స్నేహ చికెన్ ఫౌల్ట్రీ పరిశ్రమను స్థాపించారని,చిన్నగా ప్రారంభమైన ఈ కంపెనీ ఇప్పుడు తన పరిధిని విస్తృతం చేసుకున్నదన్నారు. పెద్దమందడి మండలం వెల్టూరు శివారులోని 22/1 లో ప్రభుత్వ భూమిని స్నేహ చికెన్ పరిశ్రమ ఆక్రమించి, అక్కడ కొన్ని నిర్మాణాలు కూడా చేపట్టిందని గతంలో ఎన్నోసార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వెల్టూర్ గ్రామస్తులు వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి గారి దృష్టికి తీసుకురావడంతో భూ ఆక్రమణలపై విచారణ చేసి నిజానిజాలు తేల్చాలని రెవెన్యు అధికారులను ఆదేశించటంతో అధికారులు సర్వే నిర్వహించి రికార్డులు పరిశీలించిన తర్వాత వెల్టూరు శివారులోని సర్వే నెంబర్ 22/1లో 1.25 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని నిర్ధారించి, ప్రభుత్వ భూమిని ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను ఎందుకు తొలగించకూడదో వివరణ ఇవ్వాలని స్నేహ చికెన్ కంపెనీ ఎండీ రాంరెడ్డికి నోటీసులు జారీ చేశారన్నారు.

**తాగునీటికి ఇబ్బందులున్నా... కంపెనీకి నీళ్ళా?**

స్నేహ చికెన్ కంపెనీ భీమా రెండో దశలో అంతర్భాగంగా నిర్మించిన శంకర్ సముద్రం రిజర్వాయర్ నుంచి రోజుకు 10 లక్షల లీటర్ల చొప్పున కంపెనీ, అలాగే అందులో ఉండే క్వార్టర్స్ గృహ అవసరాలకు తరలించుకునేందుకు అనుమతి తీసుకున్నదని, ఈ నీటి తరలింపు సంవత్సరంలో 0.01289 టీఎంసీలను మించకూడదనే నిబంధన ఉంది. 2018 సెప్టెంబర్ 25న అయిదు సంవత్సరాల కాలపరిమితికి అనుమతి తీసుకోగా 2023 సెప్టెంబర్ 25 నాటికి ఆ అగ్రిమెంట్ గడువు కూడా పూర్తయ్యిందన్నారు. అయితే నిబంధనల ప్రకారం అగ్రిమెంట్ గడువు ముగిసిన తర్వాత తిరిగి అనుమతి పొందే వరకు నీటిని వినియోగించకూడదు. కానీ గడువు ముగిసిన తర్వాత కూడా ఇంకా స్నేహ కంపెనీ దౌర్జన్యంగా నీటిని తరలిస్తోందని ఆరోపించారు. తాగునీటికి నీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పట్టించుకోకుండా ప్రభుత్వ నిభందనలు పాటించకుండా దౌర్జన్యంగా పరిశ్రమకు తీసుకెళ్తున్నారని మండిపడ్డారు.

**పర్యావణానికి తూట్లు...**

గత ప్రజాప్రతినిధుల అండదండలతో స్నేహ ఫార్మ్స్ యాజమాన్యం రెచ్చిపోయిందని, పర్యావరణ నిబంధనలకు తూట్లు పొడుస్తూ...స్నేహ ఫార్మ్స్ నుంచి వచ్చే వ్యర్థ పదార్థాలు పొలాలలో వదలడంతో అవి పెద్దమునగల్ చేడు వాగులో కలిసి కలుషితమై సరళసాగర్ మీదుగా రామన్‌పాడు డ్యామ్‌లోకి వెళ్తున్నాయన్నారు. రామన్‌పాడు డ్యామ్ నుంచి సరఫరా అయ్యే కలుషితమైన నీరు తాగి పలువురు క్యాన్సర్, ఇతర రోగాల బారిన పడుతున్నారన్నారు. ప్రభుత్వ నిభందనలకు తూట్లు పొడుస్తూ... ప్రజల జీవితాలలో చెలగాటమాడుతున్న స్నేహ కంపెనీని మూసివేయాలన్నారు.

**ఉపాధి విషయంలో కూడా వివక్షే..**

పరిశ్రమ స్థాపన కొసం అన్ని వర్గాల రైతులతో భూములు తీసుకొన్న యాజమాన్యం, తమ పరిశ్రమ నుంచి వచ్చే చికెన్ ను అందరికీ అమ్ముకుంటున్న యాజమాన్యం ఉపాధి అవకాశాలు కల్పించే విషయంలో మాత్రం తమ వర్గాలకే మంచి ఉద్యోగాలు కల్పిస్తూ...పేద వర్గాలను విస్మరిస్తూ అరకొర అవకాశాలు కల్పిస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రజా సైన్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాజ్ కుమార్, ఉపాధ్యక్షుడు రాజు, నాయకులు ప్రసాద్ నాయుడు,రామచంద్రయ్య చారి, తెట్టేబావి ప్రసాద్, అనుదీప్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## అచ్చంపేట రాజస్వ మండల అధికారిగా బాధ్యతలు స్వీకరించిన కే.మాదవి..

అచ్చంపేట (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్ మర్చి 2:

అచ్చంపేట రాజస్వ మండల అధికారిగా బాధ్యతలు స్వీకరించిన కే మాదవి తేదీ: 1మర్చి 2024, శుక్రవారం రోజు ఉదయం 11 గంటల సమయంలో ఆర్.డి.ఓ కార్యాలయంలో స్థానిక అచ్చంపేట రాజస్వ మండల అధికారి (ఆర్.డి.ఓ)గా కే.మాదవి బాధ్యతలు స్వీకరించి, తదుపరి అచ్చంపేట నియోజకవర్గం తహశీల్దార్‌తో విధులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించడం జరిగింది. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీమతి తబిత, మరియు అచ్చంపేట నియోజకవర్గం నయాబ్ తహశీల్దార్ యన్.రాములు, ఎన్నికల నయాబ్ తహశీల్దార్ శ్రీమతి టి.రేఖా మరియు నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల తహశీల్దార్లు మరియు నయాబ్ తహశీల్దార్లు లు పాల్గొనడం జరిగింది.

# మెగా డిఎస్సి ప్రకటించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు

- స్వీట్లు పంచిన ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు

అచ్చంపేట (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్ మర్చి 2:

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో ఎన్‌స్‌యుఐ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో పది సంవత్సరాల నుండి డీఎస్సీని విడుదల చేయకుండా నిరుద్యోగులతో చెలగాటమాడిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో చెప్పిన మాటను నిలబెట్టుకొని మెగాడీఎస్ ని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడంపై అచ్చంపేట ఎన్‌స్‌యుఐ ఆధ్వర్యంలో స్టడీ హాల్ విద్యార్థులతో స్వీట్లు తినిపించుకుంటూ ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ ముఖ్యంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణకి ఎన్‌స్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ కి జిల్లా ఎమ్మెల్యేలకి మంత్రికి నాగర్ కర్నూల్ జిల్లా విద్యార్థుల తరపున ధన్యవాదాలు



తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఎన్ స్ యు ఐ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు రామావత్ సంతోష్. జిల్లా ప్రధాన కార్యదర్శి లడ్డు యాదవ్. తాలూకా ప్రధాన కార్యదర్శి సోహెల్. అచ్చంపేట మండల అధ్యక్షులు వినోద్ అచ్చంపేట టౌన్ అధ్యక్షులు ఈశ్వర్ లాల్. యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ సింగ్ అదేవిధంగా విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

దాతల సాయంతో ప్లేట్ల గ్లాస్లు పంపిణీ

అచ్చంపేట (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిది)-ఆర్.భరత్ మర్చి 2:

పదర మండలము చిట్లంకుంట పాఠశాల యందు ఈరోజు స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకోవడం జరిగింది ఇందులో భాగంగా చాత్రోపాధ్యాయుల్లో ప్రధానోపాధ్యాయులుగా లక్ష్మణ్ కుమార్ వ్యవహరించడం జరిగింది ఇదే కార్యక్రమంలో చౌట గణేష్ చెట్లంకుంట గ్రామానికి చెందినటువంటి యువకుడు అచ్చంపేట నియోజకవర్గం టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేయడం జరిగింది అదేవిధంగా చిట్లంకుంట్ల గ్రామానికి చెందినటువంటి కే బాలయ్య తమ సతీమణి అయినా కీర్తిశేషురాలు బాలమ్మ జ్ఞాపకార్థము విద్యార్థిని విద్యార్థులకు గ్లాసులు అందజేయడం జరిగింది. మరియు పాఠశాల ఉపాధ్యాయుని రాలు యస్ కృష్ణవేణి టీచర్ విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు విప్పించడం జరిగింది. %ూ=ఖ% మండల అధ్యక్షులు ఆర్ నిరంజన్ మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని తెలియజేయడం జరిగింది. కార్యక్రమం లో మొదటి బహుమతి నవ్యశ్రీ,రెండవ బహుమతి అక్షిత, మూడవ బహుమతి పావని కి రావడం జరిగింది . కార్యక్రమంలో పాఠశాల జ్యోతి లాల్, టీచర్లు కృష్ణవేణి, సేవల, గోవిందు, కిషన్, మాత్య, శాంతి గ్రామస్తులు ,పుర్వవిద్యర్తులు పాల్గొన్నారు.







## అభయాంజనేయ స్వామి విగ్రహ నిర్మాణానికి హాజరైన బీఆర్ఎస్ మిర్యాలగూడ నాయకులు



మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) మార్చి 2:

మున్సిపల్ ఛైర్మన్ గా. శ్రీ. తిరునగరు భార్గవ్ ఆధ్వర్యములో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం మరియు శ్రీ అభయాంజనేయ స్వామి 54 అడుగుల విగ్రహ నిర్మాణ మొదటి దశ శ్లాబ్ వేయు ఆధ్యాత్మిక కార్యక్రమానికి హాజరైన బి.అర్.యస్ పార్టీ మిర్యాలగూడ నియోజక వర్గ నాయకులు మరియు ఎన్.బి.ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ గా,, శ్రీ నల్లమోతు సిద్ధార్ధ పాల్గొన్నారు. మిర్యాలగూడ పట్టణము రామచంద్రగూడెం వై జంక్షన్ వద్ద ఈ కార్యక్రమానికి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంబించే ప్రక్రియలో పాల్గొన్నారు. కార్యక్రమములో మాజీ మున్సిపల్ ఛైర్మన్ శ్రీమతి తిరునగరు నాగలక్ష్మి భార్గవ్, వాసవి క్లబ్ శ్రీమతి రాయపూడి భవానీ, కౌన్సిలర్లు సురేకారపు ఉదయ భాస్కర్, కర్ణే గోవింద రెడ్డి, తిరుమలగిరి వజ్రం, అమృతం సత్యనారాయణ, చీదళ్ళ శ్రీనివాస్, నాయకులు వేముల దుర్గా రావు, పగిడిమర్రి నాగేంద్ర చారి, గొంగటి సైది రెడ్డి, అశోక్, మన్నెం లింగా రెడ్డి, రేపాల రమేష్, అల్లాని రమేష్, వింజం శ్రీధర్, పద్మశెట్టి కోటేశ్వర రావు, తెడ్ల జవహర్ బాబు, కడియం సైదులు, కర్నాటి రమేష్, కునాల గోపాల కృష్ణ, వినయ్, పాలారపు సత్యనారాయణ, నూనె రవికుమార్, బాబు రావు, సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

నేటి ఫోకస్ న్యూస్, మల్లాపూర్:

ఓల్డ్ మల్లాపూర్‌లో నూతనంగా నిర్మిస్తున్న సీతారామచంద్ర స్వామి ఆలయ నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు అనిత, రాజేశ్వర్ రాజు ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన గిరిజన యువకుడు

అచ్చంపేట (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్ మార్చి2:



నాగర్ కర్నూలు జిల్లా పదర మండలం జ్యోతి నాయక్ తండ గ్రామానికి చెందిన రాత్లావత్ ప్రేమ్ కుమార్ తండ్రి తిరుపతి ఒకేసారి మూడు ఉద్యోగాలు సాధించడం జరిగినది. ప్రేమ్ కుమార్ తన చిన్న వయసులోనే తండ్రినీ కోల్పోయిన తల్లి కష్టపడి చదివించింది. తల్లి కష్టాన్ని గుర్తించుకొని కష్టపడి చదివి అనేక పోటీ పరీక్షల్లో రాసి ఒకేసారి మూడు ప్రభుత్వ పీజీటీ టీజీటీ జూనియర్ లెక్చరర్ ఉద్యోగాలను సాధించడం జరిగినది. తల్లి కలను నిజం చేసి నందుకు చాలా ఆనందంతో గ్రామస్తులు హర్షం ఎత్తడం చేయడం జరిగినది.


## వీరాయిపల్లిలో విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి

- బాధిత కుటుంబానికి అండగా ఉంటానని ఎమ్మెల్యే మేఘా రెడ్డి హామీ..

వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్):

పెద్దమందడి మండలం వీరాయిపల్లి గ్రామానికి చెందిన రహీం అనే వ్యక్తి విద్యుత్ షాక్ తగిలి మృతి చెందాడు. విషయం తెలుసు కున్న ఎమ్మెల్యే మెగా రెడ్డి శనివారం వనపర్తి జనరల్ ఆసుపత్రికి చేరుకొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటా నని హామీ ఇచ్చారు. అనంతరం వైద్యులతో మాట్లాడి వెంటనే శవప రీక్ష చేసి కుటుంబీకులకు మృతదేహాన్ని అప్పగించాలని ఆదేశించారు.






# త్వరలో జైహనుమాన్ ఫస్ట్‌లుక్ విడుదల

**త్వరలోనే 'జై హనుమాన్' ఫస్ట్‌లుక్** విడుదల చేయబోతున్నట్లు దర్శకుడు ప్రశాంత్ వర్మ తెలిపారు. సంక్రాంతి కానుకగా వచ్చిన 'హనుమాన్' మూవీ 150 థియేటర్‌లలో 50 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా చిత్ర బృందం 'హిస్టారికల్ 50 డేస్' కార్యక్రమం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చిత్ర పరిశ్రమలో ఓ సినిమాకు సంబంధించి 50 రోజుల కార్యక్రమం జరిగి చాలా రోజులైంది. ఇన్నేళ్ల తర్వాత 'హనుమాన్'కు జరగడం సంతోషంగా ఉంది. ఒక సినిమా విజయం చాలా మంది జీవితాలను మారుస్తుంది. 'హనుమాన్' మా మొత్తం టీమ్‌కు పేరు తెచ్చింది. ఒకప్పుడు ఇలాంటి కార్యక్ర మాలను సినిమా ప్రమోషన్స్ కోసం చేసేవాళ్లు. తమ మూవీ వారం రోజులు ఆడి, పెట్టిన డబ్బులు వస్తే చాలులే అనుకుంటున్న ఈ రోజుల్లో 50 రోజుల ఫంక్షన్ చేయడం చాలా మంది నిర్మాతల్లో నమ్మకాన్ని తీసుకొస్తుంది. ఎంతో మంది స్ఫూర్తి పొందుతారు. నా మొదటి సినిమా 'అ!' మంచి విజయాన్ని అందుకుని, విమర్శకులను సైతం మెప్పిం చింది. ఆ సమయంలో ఇలాంటి వేడుక చేయలేకపోయాం. ఆ మూవీ కమర్షియల్‌గా హిట్ కాలేదని చాలా మంది అనుకున్నారు. 'హనుమాన్' రీమాస్టర్ వెర్షన్ తీసుకొస్తున్నాం. అది ఇంకా సర్‌ప్రైజింగ్‌గా ఉంటుంది. ప్రశాంత్ సినిమాటిక్ యూనివర్స్‌కి ఈ మూవీ మంచి పునాది వేసింది. మీరిచ్చిన ప్రోత్సాహంతో క్వాలిటీ సినిమాలు చేస్తాం. సినిమా విడుద లైన దగ్గరి నుంచి మేము అస్సలు పార్టీ చేసుకోలేదు. అంతర్జాతీ యంగానూ ఈ మూవీని ఎలా తీసుకువెళ్లాలా? అని ప్రయత్నాలు చేశాం. స్పెయిన్, జపాన్, చైనా డిస్ట్రిబ్యూటర్స్‌తో మాట్లాడాం. వాళ్లకూ ఈ మూవీ నచ్చింది. త్వరలోనే విడుదల చేస్తున్నాం. ప్రపంచదేశాల్లో తెలుగు మూవీ గొప్పతనాన్ని 'హనుమాన్' చాటబోతోంది"జై హనుమా న్'కు సంబంధించిన పని మొదలైంది. త్వరలోనే ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేస్తాం. ఇందులో హనుమంతుడే హీరో.




# శశివదనే నుంచి సాంగ్ విడుదల

**'పలాస 1978'లో** అద్భుతమైన నటనతో అందరి ప్రశంసలు అందుకున్న రక్షిత్ అట్లూరి కథానాయకుడిగా నటించిన చిత్రం 'శశివదనే'. కోమలి ప్రసాద్ కథానాయికగా నటిస్తోంది. 'మనసులో పుట్టే ప్రేమ మచ్చలేనిదైతే ఆ ప్రేమకు మరణం కూడా మనతోనే' అంటూ హృదయాన్ని హత్తుకునే గ్రామీణ నేపథ్యంలో ప్రేమ కథాంశంగా తెరకెక్కిన ఈ చిత్రం ఏప్రిల్ 5న గ్రాండ్ రిలీజ్ అవుతోంది. ఇప్పటికే విడుదలైన ఈ మూవీ పాటలు, టీజర్‌కు అమేజింగ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ నేపథ్యంలో మేకర్స్ ఈ సినిమా నుంచి 'ఏమిటో ఏమిటో..' అనే పాటను విడుదల చేశారు. హీరోయిన్‌పై మనసుపడ్డ హీరో తన మనసులో చేలరేగె భావాలను పాట రూపంలో వ్యక్తం చేసే క్రమంలో పాట వచ్చే సందర్భంగా అనిపిస్తోంది. అదేంటో తెలుసుకోవాలంటే సినిమా రిలీజ్ వరకు ఆగాల్సిందే అంటున్నారు దర్శక నిర్మాతలు. పి.వి.ఎన్.ఎస్.రోహిత్ పాడిన ఈ పాటను కరుణాకర్ అడిగర్ల రాశారు. శరవణ వాసు దేవన్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందించారు. బిరీ నాయుడు సమర్పణలో ఫిల్మ్ కంపెనీ, స్టూడియోస్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్స్‌పై అహితేజ బెల్లంకొండ, అభిలాష్ రెడ్డి గోదాల ఈ చిత్రాన్ని నిర్మించారు. రైటర్, డైరెక్టర్ సాయి మోహన్ ఉబ్బన సినిమాను తెరకెక్కించారు. ఇప్పటి వరకు వచ్చిన మూవీ కంటెంట్‌తో.. ఈ ప్రేమకథా చిత్రంలో గోదావరి జిల్లాల అందాలను ఎలా చూపించబోతోన్నారు అనే దానిపై ఓ స్పష్టత వచ్చింది. ఈ చిత్రంలో రంగస్థలం మహేష్, శ్రీమాన్, జబర్దస్త్ బాబీ, ప్రవీణ్ యండమూరి మరియు దీపక్ ప్రిన్స్ కీలక పాత్రలు పోషించారు.



# భర్త విఘ్నేష్‌ను అన్‌ఫాలో చేసిన నయనతార

**దక్షిణాదిన అగ్ర** నటీమణుల్లో వెలుగొందుతున్న నయనతార సామాజిక మాధ్యమాల్లో ఈమధ్యనే ఆరంగేట్రం చేశారు. ఆమె తన కవల పిల్లల ఫోటోలు ఇన్‌స్టాగ్రామ్ లో మొదటి పోస్టుగా పెట్టి జాయిన్ అయ్యారు. ఆ తరువాత ఆమెకి వందల, వేల, లక్షల మంది అభిమానులు ఫాలో అవటం మొదలెట్టారు. ఈరోజు ఆమెకి ఇన్‌స్టాగ్రామ్ లో 78 లక్షల మంది ఫాలోవర్స్ (7.8 మిలియన్) వున్నారు. ఇప్పుడు నయనతార వార్తల్లో వున్నారు. ఎందుకంటే ఆమె తన భర్త విఘ్నేష్ శివన్‌ని ఇన్‌స్టాగ్రామ్‌లో అన్ ఫాలో చేశారు. ఎందుకు అలా చేశారో ఎవరికీ తెలియదు కానీ నయనతార అభిమానులు మాత్రం ఈ విషయంపై రకరకాలుగా చర్చించుకుంటున్నారు. అదేదో పొరపాటున ఆలా అయింది అని అదేమంత పెద్ద విషయం కాదని ఇలా అనుకుంటున్నారు. కొందరైతే సాంకేతిక కారణాలు ఉండొచ్చు అని కూడా అంటున్నారు. ఇలా ఎవరికీ వారు అనుకుంటున్నా, నయనతార ఇన్‌స్టాగ్రామ్‌లో మాత్రం ఆమె తన భర్తని ఫాలో అవుతున్నట్టు మళ్ళీ చూపిస్తోంది. ఏదైనా సాంకేంతిక లోపం వలన కొన్ని గంటలపాటు అన్ ఫాలో అయినట్టు కనిపించక పోవచ్చు అని కూడా అంటున్నారు. పని పరంగా చూస్తే నయనతార ఈ మధ్యనే షారుఖ్ ఖాన్ తో నటించిన హిందీ సినిమా 'జవాన్' చాలా పెద్ద విజయం సాధించింది. ఇప్పుడు 'టెస్ట్' అనే సినిమాలో నటిస్తున్నారు, ఇందులో మాధవన్, సిద్దార్థ్, మీరా జాస్మిన్ ఇతర పాత్రల్లో కనిపిస్తున్నారు.




# ఉపాసనకు రామ్‌చరణ్ మసాజ్

◆ వైరల్‌గా మారిన వీడియో

**మెగా కోడలు ఉపాసన కాళ్లకు** మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మసాజ్ చేస్తున్న వీడియో ఒకటి సోషల్ మాధ్యమాలలో వైరల్ అవుతోంది. ఈ వీడియో చూసిన వారంతా.. ఈ సామెతనే గుర్తు చేసుకుంటున్నారు. ప్రస్తుతం రామ్ చరణ్ తన భార్య ఉపాసనతో కలిసి అంబానీ ఇంట పెళ్లికి హాజరైన విషయం తెలిసిందే. గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో జరిగిన అనంత్ అంబానీ, రాధికా మర్చంట్‌ల ప్రీ వెడ్డింగ్ సెలబ్రేషన్స్‌లో రామ్ చరణ్, ఉపాసనలతో పాటు పలువురు సెలబ్రిటీలు సందడి చేశారు. అంతకు ముందు ఈ వేడుకకు హాజరయ్యేందుకు ఎన్టీఆర్ దంపతులతో కలిసి బేగంపేట ఎయిర్‌పోర్ట్‌లో దర్శనమిచ్చారు చరణ్ దంపతులు. ఎన్టీఆర్ దంపతులు బెంగళూరులోని ఓ ప్రైవేట్ ఈవెంట్‌కు హాజరు కాగా, చరణ్ దంపతులు ఇలా అంబానీ ఇంట జరిగిన ప్రీ వెడ్డింగ్ సెలబ్రేషన్స్ లో సందడి చేశారు. ప్రీ వెడ్డింగ్ సెలబ్రేషన్స్‌లో చరణ్‌తో కలిసి ఉపాసన వెళుతున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న సమయంలోనే.. తాజాగా ఈ మసాజ్ వీడియో అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. ఉపాసన ఇటీవలే ఓ బిడ్డకు జన్మనిచ్చిన విషయం తెలిసిందే. ఈ ప్రీ వెడ్డింగ్ సెలబ్రేషన్స్‌లో అలసిపోయిన ఉపాసనకు చరణ్ ఇలా మసాజ్ చేస్తూ కనిపించారు. చరణ్ మసాజ్ చేస్తుంటే.. ఉపాసన హాయిగా నిద్రపోతున్నారు. ఈ వీడియో చూసిన వారంతా భార్య పట్ల రామ్ చరణ్ చూపిస్తున్న కేరింగ్ చూసి వావ్ అంటున్నారు.




# దేశభక్తితో తెరకెక్కిన చిత్రం ఆర్టికల్ 370

## యామీ గౌతమ్ వెల్లడి..

**యామీ గౌతమ్ ప్రధాన పాత్రలో** ఆదిత్య సుహాస్ జంభాలె తెరకెక్కించిన చిత్రం 'ఆర్టికల్ 370' ఫిబ్రవరి 23న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాపై కొన్ని దేశాలు నిషేధం విధించడం చర్చనీయాంశం అయిన విషయం తెలిసిందే. కొన్ని సన్నివేశాలు ఆందోళనకరమైన ధోరణిలో ఉన్నాయని అందుకే నిషేధించినట్టు సమాచారం. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ వార్తలపై స్పందించిన యామీ గౌతమ్ 'ఆర్టికల్ 370' దేశంపై ఉన్న భక్తితో తెరకెక్కించిన సినిమా అని తెలిపారు. 'సినిమా చూడకుండానే తీర్పు చెప్పేవారు ఉంటారు. కానీ ఆర్టికల్ 370 నిషేధాన్ని మేము ఊహించలేదు. ఇందులో ఆందోళనకరమైన సన్నివేశాలు లేవు. ప్రేరణ కలిగించే వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ చిత్రం రూపొందింది. మంచి సినిమా చూసి ఇంటికి వెళ్తున్నామన్న అనుభూతి ప్రేక్షకులకు కలుగుతుంది. అది మా చిత్రబృందానికి ఎంతో ఆనందాన్ని ఇస్తుంది. సినిమా చూశాక తీర్పు చెప్పాలి కానీ ముందే ఎలా ఓ నిర్ణయానికి వస్తారు? ఈ సినిమా కశ్మీర్ అభివృద్ధికి తోడ్పడుతుంది. ప్రచారం కోసం చేసింది కాదు' అని యామీ గౌతమ్ వెల్లడించారు. కశ్మీర్‌లో జరిగిన పరిస్థితుల ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించారు. ఇందులో యామీగౌతమ్ ఇంటెలిజెన్స్ ఏజెంట్‌గా యాక్షన్ అవతారంలో నటించారు. ప్రియమణి కీలక పాత్రలో కనిపించారు. ఈ సినిమా ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంటోంది.

